తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
18 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 15
పేజీలు : 8
వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# వయనాడ్ ను వదులుకున్న రాహుల్



- ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ
- రాయబరేలి నుంచి ఎంపిగా కొనసాగాలని నిర్ణయం
- వయనాడ్ నుంచి ప్రియాంక పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్






**తరంగాలు-న్యూఢిల్లీ,**

వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప -మిగతా 2 లో

## ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు



**70 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారీగా నిర్మాణం**
**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి**

హైదరాబాద్, వినాయక చవితి కోసం ఖైరతాబాద్‌లో నెలకొల్పే భారీ గణపతి విగ్రహం ఎత్తు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఈ అత్యంత ఎత్తైన విగ్రహం తయారీ మొదలుపెట్టినప్పటి నుంచి ప్రతిష్ఠించి, పూజలందుకొని నిమజ్జనం జరిగే వరకూ ఏటా ఎంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. అంతటి ప్రాముఖ్యం ఉన్న ఖైరతాబాద్ గణెళిషుడి విగ్రహం తయారీ కోసం -మిగతా 2 లో

## బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

- -కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం
- -మూడు బోగీలు ధ్వంసం..15మంది మృతి
- -సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్




**తరంగాలు--కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న -మిగతా 2 లో



## రుణమాఫీ కోసం తీవ్ర కసరత్తు



- ఆదాయం కోసం నానా తంటాలు
- భూముల విలువ పెంపుతో రాబడి
- గస్టు 15 నాటికి రుణమాఫీ చేయాలని తీవ్ర కసరతు

**తరంగాలు-హైదరాబాద్,**

ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయాలని భావిస్తున్న తెలంగాణ సర్కారు ఆ దిశగా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందుకోసం సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటిరే పలుసమీక్షలు చేసి నిధుల సమీకరణపై దృష్టి సారించారు. ఇప్పటికే అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి రెండు లక్షల రూపాయల రుణం తీసుకున్న వారి జాబితాను తెప్పించుకున్నారు. మొత్తం ఎంత మంది ఉన్నారు. రుణమాఫీ చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంచనాల్లో బిజీగా ఉన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఈ పక్రియ కొలిక్కిరానుంది. అనంతరం ఆ జాబితాను ముందు -మిగతా 2 లో



## వానాకాలంలో ఎండాకాలం

- -నైరుతి ప్రవేశించినా తగ్గని ఎండల తీవ్రత
- -పెరుగుతున్న కరెంట్ వినియోగం

హైదరాబాద్,

దాపురించింది. రుతుపవనాలు ప్రవేశించి పదిరోజులు దాటినా ఇంకా ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత ఆందోళనకు గురి చేస్తోంది. సాయంత్రం వేళలో అక్కడక్కడా చిరుజల్లులు పడినా ఆ తర్వాత భరించలేని ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. -మిగతా 2 లో



## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

- వారికిచ్చిన హామీలను అమలు చేయాలి
- బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్

**తరంగాలు-హైదరాబాద్,**

కాంగ్రెస్ మోసం చేసిందని నిరుద్యోగ యువత ఆందోళన చేస్తోందని, యువతను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బేషజాలకు వెళ్లకుండా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రూప్ 1లో వ -మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత వేగవంతం



**టెక్నికల్ ఆధారాలను సేకరించిన దర్యాప్తు బృందం**
**కొండాపూర్ కన్వర్జేన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో సోదాలు**

హైదరాబాద్,

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు మరింత వేగం పెంచారు. తాజాగా, ఈ కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ఓ చానల్ ఓనర్ శ్రవణ్ రావును త్వరలోనే అమెరికా నుంచి రానున్నారు. వీళ్లను తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా, ఈ కేసులో కీలకమైన -మిగతా 2 లో

# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

(మొదటి తరువాయి)
ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు. అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్ వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం' అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నా అని రాహుల్ పేర్కొన్నారు. నేను మహిళనైనా వయనాడ్ నుంచి పోరాడగలను. రాహుల్ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వను' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు

(మొదటి తరువాయి)
తొలుత కర్ర పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. ఆ కర్రపూజను నేడు నిర్వాహకులు జరిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ రానుంది. అప్పుడు ప్రతిష్ఠించబోయే భారీ గణనాథుడి విగ్రహ తయారీ పనులు ఇప్పటి నుంచే తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ వినాయక విగ్రహం ఏర్పాటుకు నేడు కర్ర పూజ జరిగింది. ఈ కర్ర పూజ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. కర్రపూజ పూర్తయిన తర్వాత ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తామని.. సంప్రదాయం ప్రకారం నేడు కర్రపూజ చేసి విగ్రహం తయారీని ప్రారంభించామని చెప్పారు. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయాన్ని చెప్పారు. దాని ప్రకారం అన్ని విభాగాలను సిద్ధం చేస్తున్నామని.. రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశం జరుపుతామని దానం నాగేందర్ చెప్పారు. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని దానం నాగేందర్ చెప్పారు. ఖైరతాబాద్ గణపతిని నెలకొల్పడం మొదలుపెట్టి.. ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్వహకులు నిర్ణయించినట్లు దానం చెప్పారు. గతేడాది ఇక్కడ ఖైరతాబాద్ వినాయకుడు 45 నుంచి 50 టన్నుల బరువుతో 63 అడుగుల ఎత్తులో నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూర్తి మట్టి విగ్రహంగా సరికొత్త రికార్డు సృష్టించనున్నాడు.


# వానాకాలంలో ఎండాకాలం

(మొదటి తరువాయి)

దీంతో కరెంట్ వినియోగం కూడా పెరుగుతోంది. ఎసిలు లేనిదే పట్టణ ప్రజలు ఉండలేకపోతున్నారు. ఆంధ్రాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఉభయగోదావరి జిల్లాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. అక్కడ మధ్యాహ్నం వేళలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. కొన్ని జిల్లాలో విత్తిన పత్తిగింజలు మొలకెత్తాయి. ఆ తర్వాత ఆశించిన మేర వానలు లేకపోవడంతో పత్తి మొలకలు వాడిపోతున్నాయి. జూన్ రెండు లేదా మూడో వారంలో వర్షాలు కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు వరుణుడు కరుణించలేదు. వర్షాకాలం ప్రవేశించినప్పటికీ ఎండకాలం తలపిస్తుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నప్పటికీ ఎండల తీవ్రత ధాటికి చేన్లు పొడిబారి పోయాయి. వర్షం పడితే కానీ దున్ని విత్తనాలు నాటుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎండల తీవ్రతకు జనం ఉక్కపోతతో ఆగమాగం అవుతున్నారు. అప్పుడప్పుడు వాతావరణంలో మార్పు చోటుచేసుకుని చల్లబడుతున్నప్పటికీ రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. పూర్తిస్థాయి వర్షాలు పడే వరకు రైతులు తొందర పడకుండా విత్తనాలు నాటొద్దని అధికారులు
సూచించారు. అయినప్పటికీ కొన్నిచోట్ల రైతులు విత్తనాలు నాటుకుంటున్నారు. ఇప్పటికీ ఆశించిన మేర వానలు పడలేదు. రెండు రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత వేగవంతం

(మొదటి తరువాయి)



టెక్నికల్ ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. హైదరాబాద్ పట్టణంలోని కొండాపూర్‌లో కన్వర్జెన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ మేరకు కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో మూడు సర్వర్లు, హార్డ్ డిస్కులతో పాటు ఐదు మాక్ మినీ డివైజ్‌లు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్‌కు నోటీసులు అందించారు. అనంతరం ఆయనను విచారణ చేస్తున్నారు. ఈ కేసులో కీలకమైన ఆధారాలను ఆయన నుంచి సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే టెక్నికల్ ఎవిడెన్స్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు రాబట్టినట్లు సిట్ వెల్లడించింది. కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో పనిచేసే ఓ సీనియర్ మేనేజర్ రాగి అనంత చారి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఓలేటి సీతారం శ్రీనివాస్‌ల స్టేట్‌బమెంట్ తదితర విషయాలను రికార్డు చేశారు. అనంతరం కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అయితే ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్ 160 సీఆర్పీసీ నోటీస్ జారీ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులో సిట్ ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. త్వరలోనే మరిన్ని కీలక ఆధారాలు వెల్లడించనున్నట్లు సీట్ పేర్కొంది.

# రుణమాఫీ కోసం తీవ్ర కసరత్తు

(మొదటి తరువాయి)
ఉంచుకొని అసలు లబ్దిదారుల జాబితను సిద్ధం చేయనున్నారు. 2 లక్షల రుణమాఫీ కోసం విధివిధానాలు ఖరారు చేస్తూనే నిధుల వేట ముమ్మరం చేసింది. అందుబాటులో ఉన్న అన్ని అంశాలను పరిశీలించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రకరకాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రుణమాఫీ నిజంగా అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రైతు బంధు ఇచ్చినట్టు అన్న వర్గాలు రుణమాఫీ చేయొద్దనే ఆలోచన ఉంది. అందుకే అర్హులను గుర్తించేందుకు చేపట్టాల్సిన వడపోత ప్రక్రియను ఖరారు చేయనుంది. పంట రుణమాఫీ అంశంపై ఈ వారంలోనే కీలకమైన మంత్రివర్గం సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీలో రుణమాఫీ అర్హతకు సంబంధించిన విధివిధానాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆలోచనతో ఉంది. ఆ దిశగా ప్రయత్నిస్తున్న అధికారులు అర్హుల జాబితాలో పాస్‌బుక్, రేషన్ కార్డును పరిశీలిస్తున్నారు. ఇవి ఉన్న వాళ్లనే పరిగణలోకి తీసుకొని రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని యోచిస్తున్నారట. గతంలో రైతు బంధు ఉచ్చినట్టు ప్రజాప్రతినిధులు, ఐటీ చెల్లించే ఉద్యోగులకు రుణమాఫీ నుంచి తప్పించాలని చూస్తున్నారు. ఇప్పటికే రైతు బంధు పొందుతున్న వారిలో ఆరు లక్షల మందికి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవు. అలాంటి వారిని తప్పిస్తే రుణగ్రస్తుల సంఖ్య భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు రేషన్ కార్డును కూడా నిబంధనల్లో పడితే ఈ సంఖ్య చాలా వరకు తగ్గుతుందని అంటున్నారు. ఐటీ చెల్లించే వాళ్లు, ప్రజాప్రతినిధులను తప్పిస్తే కూడా రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 40 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఇలా నిజంగా అవసరం ఉన్న వాళ్లకే రుణమాఫీ చేయాలని అలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. మరోవైపు చేస్తున్న రుణమాఫీ దశల వారీగా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఆగస్టు 15 ప్రారంభించే రుణాఫీ ప్రక్రియలో మొదటి దశలో 50 వేలు, రెండో దశలో 75 వేలు, మూడో దశలో లక్ష తర్వాత రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలోని దాదాపు 70 శాతం రైతులకు లక్ష లోపే రుణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా వీళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని తర్వాత మిగతా వారికి రుణమాఫీ చేయాలని చూస్తున్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం అక్కడకు నెలరోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. వాటితోపటు రైతు బీమా, పంటల బీమాను కూడా చెల్లించాలి. దీంతో ఈ నాలుగు పథకాల కోసం 50 వేల కోట్లు సమీకరించాలి. ఇది ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఆలోచిస్తున్న రూల్స్ ప్రకారం రుణమాఫీ కోసం 35వేల కోట్లు, రైతు భరోసారుక పదివేల కోట్లకుపైగా బీమా పథకాల కోసం నాలుగు వేల కోట్లు అవసరం అవుతాయి. నాలుగు పథకాల కోసం నిధులు సమీకరణ ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారుతోంది

# బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

(మొదటి తరువాయి)
కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)
ఈస్ట్ హండ్రెడ్ చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ మాట ఎందుకు తప్పారని ప్రశ్నించారు. గ్రూప్ టూకు మరో 2 వేలు, గ్రూప్ త్రీకి మరో 3 వేల ఉద్యోగాలు జోడించి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఏమైందని నిలదీశారు. డీఎస్సీని11వేలకే ఎందుకు పరిమితం చేశారన్నారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని, కోదండరామ్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోదండరామ్ భాధ్యత తీసుకుని గౌరవం నిలుపుకోవాలని, విద్యార్థుల పక్షాన ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని హరీష్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ పత్తా లేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్‌కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# గ్రామాల్లో పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు పట్టించుకోని అధికారులు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతో పాటుగా ఆయా గ్రామాలలోని వీధి దీపాలు పట్టపగలు కూడా వెలుగులను విరజముతున్నాయి. ఉదయం రాత్రి అనే తేడా లేకుండా వీధి దీపాలు నిత్యం వెలుగుతుండడంతో విద్యుత్ దుబారాతో పాటు ప్రజాధనం కూడా దుర్వినియోగం అవుతుంది. పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలలు తరబడి కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాలలో అసలు దీపాలు వెలుగులే లేని పరిస్థితి నెలకొనడంతో ఆయా గ్రామాలలో స్థానికులు రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి ఆటోమేటిక్ టైమర్ స్విచ్ బోర్డులు విడి పరికరాలు కొనుగోలు చేసి అమర్చిన వాటిని పర్యవేక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతుండడంతో వేలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందని ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని ప్రభుత్వం నిరంతరం విద్యుత్తుని అందించడానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్న విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాలలో నిరంతరం వెలుగుతున్న వీధిదీపాలను చూసి నిరంతరం వెలుగకుండా విద్యుత్ వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# బాధల్లో ఉన్న వారికి అండగా బిపి నాయక్ భరోసా



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా బోనకల్**
దురదృష్టవశాస్తూ మరణించిన వారి కుటుంబాలను కాంగ్రెస్ నేత బీపీ నాయక్ పరామర్శించారు. స్థానిక ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ మరియు బీసీ కాలనీలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ భరోసా బృందంతో కలిసి బీపీ నాయక్ ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి బాధలను విన్నారు. నాయక్ భరోసా ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు. మనోధర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతంగా ప్రస్తుత యువత నడుచుకుంటుందని నాయక్ భరోసా బృందం అంకితభావంతో సేవ మార్గం ఎంచుకున్నారని ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయక్ భరోసా బృందం సభ్యులు సూర్య, గోపి, భరత్, సైదులు, నాగేంద్రబాబు, దుర్గా ప్రసాద్, రమేష్ నాయక్, బాలాజీ, గోపి, తరుణ్, ఉపేంద్ర, హుస్సేన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల యోజన సంఘం అధ్యక్షులు బాల్ద వెంకటేష్

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల పరమపదించిన నిరుపేద కుటుంబానికి చెందిన దేవరకొండ రమేష్ చారి కుటుంబానికి బీర్ల యోజన సంఘం అధ్యక్షులు బాల్ద వెంకటేష్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి సహాయంతో పాటు భరోసాని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగుశేఖర్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, బోనగిరి ఎల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు భూమండ్ల బంగారి,మంజూరు ఖాన్, బుగ్గ సిద్ధులు, భూమండ్ల మహేష్, కొండ మహేష్, భూమండ్ల మహేష్, విశ్వకర్మ నాయకులు దేవరకొండ కుమారస్వామి, దేవరకొండ శంకరాచారి, దేవరకొండ జగన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణాల్లోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ముస్లిం సోదరులను కలసి ఆలయ్ బలయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ బక్రీద్ పండుగలో ఆనందం శాంతి శ్రేయస్సును ఉండాలని కోరుకున్నారు. అలాగే ప్రజల జీవితంలో ఎదురవుతున్న సమస్యలను తొలిగిపోవాలని కోరుకున్నారు.

# టీజేయు జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ ఈ నెల 20 తారీఖున జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ముఖ్య అతిథిగా తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహ హాజరు అవుతారని తెలిపారు. వివిధ మండలాల,జిల్లాలో ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జర్నలిస్టు గడ్డం సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ త్యాగం,భక్తి, విశ్వాసాలకు ప్రతీక బక్రీద్ పర్వదినం. మహ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం,కరుణ మరియు ఐక్యత అలవర్చుకోవటమే బక్రీద్ పర్వదిన అని అన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల పరమపదించిన నిరుపేద కుటుంబానికి చెందిన దేవరకొండ రమేష్ చారి కుటుంబానికి మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రమేష్ చారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000/- రూ,, అందించి వారి కుటుంబానికి సహాయంతో పాటు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసాని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ భూమండ్ల నరేందర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్,బీర్ల యువసేన అధ్యక్షులు బల్ద వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శ గిరిబోయిన మల్కాయ్య, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, బోనగిరి ఎల్లయ్య , గాజుల వెంకటేష్,దాడిగే నర్సింహ, యువజన కాంగ్రెస్ నాయకులు భూమండ్ల బంగారి,బుగ్గ శ్రీనివాస్, మంజూరు ఖాన్,జంపాల నాగచందర్, బైరపక నర్సింగ్, జంగవేల్లి రాజశేఖర్, విశ్వకర్మ నాయకులు దేవరకొండ కుమారస్వామి దేవరకొండ శంకరాచారి దేవరకొండ జగన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# మోటాకొండూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరిగినవి. ఈ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ బాబా

# 6 కిలోల గంజాయి పట్టివేత..12 మంది అరెస్ట్





## -:డి.ఎస్.పి రాజశేఖర్ రాజు


**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దామరచర్ల మండలం బొత్తలపాలెం వద్ద గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న నిందితులను పట్టుకొని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గుంటూరు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన పోలి నాయుడు అక్రమంగా 6 కిలోల గంజాయిని దామరచర్ల మండలం బత్తల పాలెం గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న వాడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి 12 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఆరు కేజీల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, 46 వేల రూపాయల నగదు, 12 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి గంజాయిని విశాఖపట్నం ఏజెన్సీ లోని బాబి అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి రైళ్లు, బస్సు మార్గాల ద్వారా తీసుకువచ్చి ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన దామరచర్ల మండలంలో అమ్ముతున్నట్లుగా తెలిపారు. అరెస్టు చేసిన వారిలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సంగోజు కార్తీక్, జగతి కుమార్, జగతి కోటేష్, షేక్ కాజా, ముడవత్ రమేష్, దామరచర్ల మండల కేంద్రానికి చెందిన సిగపట్ల మహేష్, దామరచర్ల మండల కేంద్రానికి చెందిన సిగపట్ల మహేష్, దామచర్ల మండలం వాడపల్లికి చెందిన కలిమెల కిషోర్, వీరభద్రపురం కు చెందిన తురక రమేష్, పాలకవీడు మండలం శూన్యపహాడ్ గ్రామానికి చెందిన నందిపాటి నవీన్, అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొంగ ప్రకాష్ లను అరెస్టు చేశారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, పట్టణ సి.ఐ లు నాగార్జున, సుధాకర్, ఎస్సైలు రవి, విజయ్ కుమార్, శోభన్ బాబు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దేవాలయం శ్రీ లక్ష్మి నరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం(తేదీ:18-06-2024) ఉదయం 5-30 నిమిషాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గిరి ప్రదక్షిణ చేయనున్నారు. గిరిప్రదక్షణలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావలని కోరారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం లో నేడు ఉదయం 5:30నిమిషాలకు గిరిప్రదక్షణలో ఆలేరు నియోజకవర్గం భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

## మోటాకొండూర్ లో బొడ్రాయి పండుగకు హాజరై పూజలు నిర్వహించిన మాజీ మంత్రులు టి హరీష్ రావు,జి జగదీశ్వర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండుర్ మండల కేంద్రంలో జరిగిన బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ , టీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగానీ హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనక దుర్గదేవి 9వ వార్షికోత్సవములో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో కనక దుర్గాదేవి 9వ వార్షికోత్సవం సందర్భంగా కనక దుర్గదేవిని దర్శించుకొని సకాలంలో వర్షాలు కురుచి రైతులు ఆనందంగ ఉండాలని విద్యార్థులు మంచి చదువులు చాదువు కొని ఉద్యోగలు వచ్చేలా కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నా ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారివెంట ఆలేరు మున్సిపల్ చెర్మన్ శంకరయ్య, ఆలయ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, కౌన్సిలర్ బేతి రాములు, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య, ఎండి ఫయాజ్,కళ్యాణ్, టింకు,రాజు, భరత్ కుమార్, బన్నీ, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


# ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు అహర్నిశలు పని చేస్తారు.

**నర్సింహుల పేట -తరంగాలు**
పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు.. అందుకు ఉదాహరణ ఈరోజు నర్సింహుల పేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటన.... శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రథమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ. జాటోత్ పూల్ సింగ్ s/o బగ్న, 60 సంవత్సరాలు r/o వస్రం తండా గ్రామం, నర్సింహులపేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ.... కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది... కృష్ణ చేసిన పనిని చూసి నర్సింహుల పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్.ఐ సత్తిష్ అభినందించారు.



# గంజాయి నియంత్రణపై పోలీస్ అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుకుంటున్న ప్రజలు

**మహబూబాబాద్ /తెలంగాణ న్యూస్**
మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన తర్వాత అతి తక్కువ కాలంలోనే మహబూబాబాద్ అడ్డాగా గంజా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ గంజా విక్రయాలకు ప్రభుత్వ హాస్టల్లో మైనర్ విద్యార్థులను, ఆటో డ్రైవర్లను, ముఖ్యంగా యువతకు విక్రయాలు జరుపుతూ జిల్లా నలుమూలల కు చేరవేసేందుకు స్మశాన వాటిక, నర్సంపేట బైపాస్ రోడ్డులోని గుడి ప్రాంగణం, అనంతారం హాస్టల్ పై భాగాన , ప్రభుత్వ హాస్టల్లో, రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని నూతన కాలనీల వైపు, గుండ్లకుంట పై భాగాన, బస్టాండ్ ప్రాంగణం, సిసి కెమెరాలు లేని ప్రాంతాలలో , ప్రజలు రాకపోకలు జరపని ప్రాంతాలను ఎంచుకొని, యువతకు గంజా చేరవేయడంతో యువత కొనుగోలు జరుపుటకు డబ్బుల కొరకు తప్పుడు మార్గాలను ఎంచుకొని వచ్చిన డబ్బుల ద్వారా గంజా కొనుగోలు చేసి సిగరెట్స్ ద్వారా స్వీకరిస్తు అనారోగ్యానికి గురవుతూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది. వారి పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను, యువత తల్లిదండ్రులు వారి బాధను ఎవరితోనూ చెప్పుకోలేక నరకయాతన అనుభవించడం జరుగుతుంది. గంజా వలన ఇబ్బందుల పాలవుతున్న యువత తల్లిదండ్రుల ఆవేదన అయ్యా పోలీస్ అధికారులు గంజా నిర్మూలన కేవలం పోలీస్ వ్యవస్థతో మాత్రమే సాధ్యమవుతుందని, ఉన్నతాధికారులు గంజా నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరుకుంటున్న ప్రజలు ..?



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మణికుమార్

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావునీ సోమవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసిన ఆత్మకూరు(ఎం) బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ మరియు తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండి%శీ%గ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు. డిమాండ్లపై వినతి పత్రం అందజేత ఖమ్మం జిల్లాలో



జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కొత్త కార్డులు ఇవ్వాలి. జర్నిలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తిపచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజు పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ,తోట గణేష్,బి.అప్పారావు, సంతోష్,పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసిన ఖమ్మం నూతన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజామ్మిల్ ఖాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ జిల్లాలో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టాలని సూచించారు. నగరంలో ప్రజలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఖమ్మం అర్బన్‌మండలాన్ని రెండు మండలాలుగా చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, సీతారామ ప్రాజెక్ట్ తదితర ప్రాజెక్ట్‌కలు అవసరమైన భూ సేకరణ విషయంలో రైతులను ఒప్పించి చట్ట ప్రకారం పనులు చేయాలన్నారు. జిల్లాలో గత ప్రభుత్వం చేసిన ప్రభుత్వ భూములు, భూ సేకరణచేసిన భూపములు, వక్ఫ్ భూములను అన్యాక్రాంతం జరగకుండా చూడాలన్నారు. అదే విధంగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాలని సూచించారు. అర్హులైన పేదలందరికి ఇళ్ళస్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## జిల్లా ఫారెస్ట్ అధికారులతో డిప్యూటీ సీఎం ప్రత్యేక సమావేశం

**-మధిర నియోజకవర్గంలో పర్యటక ప్రాంతాలపై ఆరా**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలమేరకు మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం మండలంలోని ఇనిద్రమ్మ చెరువు ప్రాంతాన్ని,జామలాపురం టెంపుల్ ప్రాంతంలో జామలాపురం అర్బన్ పార్క్, గుబ్బలమంగమ్మ తల్లి పర్యాటక ప్రాంతాలను గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి వివరించటం జరిగింది. మధిర నియోజక వర్గంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయటంతోపాటు సమీప గ్రామాలలో ఉపాధిని కల్పించటమే లక్ష్యంగా ప్రణాళికలను వివరించటం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో శ్రీ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డి ఎఫ్ ఓ, ఖమ్మం శ్రీమతి మంజుల, ఎఫ్ డి ఓ, ఖమ్మం, మరియు శ్రీమతి విజయలక్ష్మి, పి ఎఫ్ ఆర్ ఓ మధిర పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తరంగాలు- పెద్దవంగర**



బైక్ అదుపుతప్పి.. చెట్టును ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన బొజ్జ సరిత-శ్రీనివాస్ (లేట్) దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అరుణ్ కుమార్ (20) తొర్రూరు లోని ఓ ప్రయివేటు కళాశాలలో ఐటీఐ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. పదేండ్ల కింద అరుణ్ కుమార్ తండ్రి శ్రీనివాస్ ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, తల్లి సరిత ఇద్దరి కుమారులను తీసుకొని జనగామ జిల్లా కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామమైన తల్లి గారి ఇంటి వద్దనే నివాసం ఉంటుంది. గత ఐదేళ్ల కిత్రం చిన్న కుమారుడు కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మనస్తాపం చెందిన సరిత అక్కడి నుంచి హైదరాబాద్ కు వలస వెళ్లి, రోజువారీ పనులు చేసుకుంటూ, జీవనం సాగిస్తుంది. కాగా తన తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటున్న అరుణ్, రెండు రోజులు సెలవులు కావడంతో ఆదివారం రాత్రి చిట్యాల గ్రామంలోని తన స్నేహితులను కలిసి తిరిగి వెళుతున్నాడు. ఈ క్రమంలో గ్రామ శివారు మూల మలుపు వద్ద బైక్ కు అదుపుతప్పి తుమ్మ చెట్టును బలంగా ఢీకొట్టింది.

## పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుడు

**తరంగాలు /సంగెం**

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ 1998- 99 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1998- 99 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా నన్ను పిలిచి సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని, ఇది నా జీవితంలో గుర్తుండి పోతుందని నేను పనిచేసిన పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని నా వంతుగా పాఠశాలకు పదివేల రూపాయలు బహుకరిస్తానని విద్యార్థులకు తెలుపగా పూర్వ విద్యార్థులు మేము సైతం పాఠశాల అభివృద్ధిలో పాటుపడతామని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు కంప్యూటర్ను బహుకరిస్తామని నిర్ణయించుకొని ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు విజయకు హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులకు చెందిన యార రవి ప్రస్తుతం వరంగల్ లో ట్రాఫిక్ పోలీసు విభాగంలో విధులు నిర్వర్తిస్తుండగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన



తోటి విద్యార్థికి పూర్వ విద్యార్థులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదే బ్యాచ్ కి చెందిన చాలామంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న సందర్భంలో అందరూ ఒకే చోట కలుసుకోవడం, మాట్లాడుకోవడం మర్చిపోని ఘట్టంగా పూర్వ విద్యార్థులు ఎంతో ఆనందంగా ఆనాటి గుర్తులను నెమరు వేసుకుంటూ సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అనుముల రఘు, మేరుగు అనీల్, గడ్డం రాజు, సింగిరెడ్డి వెంకటేశ్వర్లు, గొడిశాల రుద్రమదేవి, జ్యోతి, అనిత, సుజాత, అరుణ, శ్రీలత తో పాటు 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## పేద, ధనిక తారతమ్యం లేకుండా భక్తిశ్రద్ధలతో బక్రీద్..

**- త్యాగానికి ప్రతీక బక్రీద్..**
**- వేములవాడలో ఘనంగా బక్రీద్ వేడుకలు..**
**- బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..**

**తరంగాలు- వేములవాడ**

పేద, ధనిక అన్న తారతన్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగను పురస్కరించుకుని చిన్నా, పెద్దా తేడా లేకుండా పవిత్రమైన ఆధ్యాత్మిక భావనతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని సోమవారం ముస్లింలు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు చేరుకొని "ఈదుల్ అజా నమాజ్" చేశారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా పవిత్రమైన ఆధ్యాత్మిక భావనతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఒకరినొకరు అలింగానం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటూ భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈద్గాలో మౌలానా మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నామన్నారు, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతన్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా



ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగను జరుపుకున్నట్లు తెలిపారు. అలాగే ఈద్గాను ప్రతి సంవత్సరం పండగ ముందు రోజున సందర్శించి కావలసిన సదుపాయాలను ఏర్పాట్లు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ కమిషనర్ జి.అన్వేష్, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బక్రీద్ విశిష్టతలో భాగమైన ముస్లింలు ఖుర్బానీని (మాంసాన్ని ) సగం పేదలకు, బంధువులకు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో మత సామరస్యం వెల్లివిరిసింది. వేడుకల్లో మత పెద్దలు ముస్లిం నాయకులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ బక్రీద్ పండగ సందర్భంగా వేములవాడ పట్టణ సీఐ, వీర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఎలాంటి అవాంచనీయాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో బక్రీద్ వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో హిందూ ముస్లిం భాయి భాయి లాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని అన్నారు దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ప్రజా పోరాటాలే ఎజెండాగా ముందుకెళ్తాం

**-గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే**



**నేరేడు చర్ల తరంగాలు**

దేశంలో, రాష్ట్రంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజా పోరాటాల ఎజెండాగా ముందుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వేంకటేశ్వర రావు అన్నారు. ఈరోజు నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్లో మాస్ లైన్ పార్టీలో చేరికల సందర్భంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి. వేంకటేశ్వర రావు,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచిపోషిస్తు బ్రహ్మనిజాన్ని ఈ సమాజానికి పరిచయం చేస్తూ సమాజంలో పేద వర్గాలకు బతుకు లేకుండా,ఉన్నత వర్గాలు జీవించేలా చేస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలు సమ సమాజం,కులమతాలు లేని సమాజం కావాలంటే విప్లవ పోరాటాలే శరణ్యమని అన్నారు. ఆ విప్లవ పోరాటాలలో,ప్రజా పోరాటాలలో దేశ,రాష్ట్రవ్యాప్తంగా, మన జిల్లా వ్యాప్తంగా మాస్ లైన్ పార్టీ ముందంజలో ఉన్నదని అన్నారు.మాస్ లైన్ పార్టీ పోరాట స్ఫూర్తిని చూసి నేరేడుచర్ల ఉత్తమ్ పద్మావతినగర్లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ వాసపల్లయ్య గారి సమక్షంలో సిపిఐ పార్టీకి చెందిన అంబటి బిక్షం మరియు వివిధ పార్టీలకు చెందిన వనపట్ల కొమరయ్య అలియాస్ శంకర్,ఒగ్గు లక్ష్మి,రెడ్డిపల్లి వినయ్, అంకం జ్యోతి, కోదాటి బుచ్చమ్మ తో పాటు 10 కుటుంబాలు మాస్ లైన్ పార్టీలో చేరారు. వీరికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. వేంకటేశ్వర రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి,వీరు ఈరోజు నుంచి మాస్ లైన్ పార్టీ కుటుంబ సభ్యులని వీరికి ఎలాంటి కష్టం వచ్చిన పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై విస్తృతమైన పోరాటాలను మా పార్టీ ఆధ్వర్యంలో చేసి ప్రజా సమస్యల పరిష్కారానికై బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించి,ఈ దగాకోరు ప్రభుత్వాలను ఎండగడతామని తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు లక్ష్మి,శ్యామల, సత్తమ్మా, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

**-సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం**
**-వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్**
**-వనపర్తి లోని ఈద్గాలో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



**తరంగాలు:వనపర్తి**

త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని సమైక్యత, సమానత్వాన్ని మానవుల్లో వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశం అని వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకుడు చీర్ల చందర్ పేర్కొన్నారు. మానవులు స్వార్థం, రాగద్వేషాలను వదిలిపెట్టాలని, త్యాగగుణం పెంపొందించుకోవాలని అన్నారు. బక్రీద్ పర్వదిన పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా లో మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీర్లచందర్ తో పాటు మీడియా కన్వీనర్ డి.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు. బక్రీద్ సందర్భంగా పేదలకు త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం అని ఉద్ఘాటించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రం లోని ఈద్గా వద్ద ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆఫీస్ బాయ్ చిన్నారుల చదువులకు లయన్స్ క్లబ్ చేయూత



**శేరిలింగపల్లి -తరంగాలు**

తమ లయన్స్ క్లబ్ ద్వారా పేద కుటుంబాలకు చేయూత అందిస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ వ్యవస్థపక ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. సోమావారం మాదాపూర్ ప్రాంతంలో ఒక కార్యాలయంలో ఆఫీస్ బాయ్ విధులు నిర్వహిస్తున్న చారి కుటుంబానికి చెందిన పిల్లలు శ్రీనిఖిత 8 వ తరగతి, నవ సాయి 5 వ తరగతి స్థానికంగా విద్యాను అభ్యసిస్తున్నారు. చదువుల నిమిత్తం లయన్స్ క్లబ్ హెూప్ రూ 30 వేల రూపాయల చేయూత అందించింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెూప్ వ్యవస్థపక ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్, లయన్స్ సభ్యులు సోమ నాగరాజు , ఘాలి కృష్ణ, మధూసుధన్ రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు

**-ఉద్యోగులకు జీఓ ప్రకారం వేతనాలు పెంచాలని, రెగ్యులర్ చేయాలని వినతిపత్రం**
**-ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**హైదరాబాద్ -తరంగాలు**

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను 510 జీవోలో 4000 మందిని వెంటనే జీవో సవరణ చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హెల్త్ మినిస్టర్ మాట్లాడుతూ తొందరలో 4000 కుటుంబాలకు వెలుగులు నింపుతానని 510 జీవోను వెంటనే రిలీజ్ చేయాలని చెప్పారు. అధికారులతో చెప్పి ప్రభుత్వ అధికారులతో, ప్రభుత్వ ప్రతినిధితో వెంటనే ఫోన్లో మాట్లాడడం జరిగింది. ప్రతి ఒక్కరికి కూడా ఒక క్యాడర్ ఫిక్స్ చేసి ఒక క్యాడర్ కు క్యాడర్కు ఎంత వేతనము ఇవ్వాలో ఆ వేతనం ఇచ్చే విధానంగా ఒక నూతన కమిటీ శ్రీకారం చూపెడతానని మంత్రి చెప్పడం జరిగింది. అలాగే సమాన పనికి సమాన వేతనం కూడా త్వరలో ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. రెగ్యులరైజేషన్ కు కూడా కొంచెం సమయం పడుతుందని చెప్పడం జరిగింది. అనేక రకాల రాష్ట్రాల జీవోలను బట్టి కూడా ఇతర రాష్ట్రంలో అనగా మూడు రాష్ట్రాలు రెగ్యులరైజేషన్ చేశారు. మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర ఆ ప్రభుత్వాలు రెగ్యులరైజ్ చేశారు. కావున దీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషిన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా రెగ్యులరైజ్ చేయాలని రామా రాజేష్ ఖన్నా ప్రత్యేక హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ ని కోరడం జరిగింది. పక్క రాష్ట్రాలలోని రెగ్యులర్ చేసిన యొక్క కాపీలు జీవోలు హెల్త్ మినిస్టర్ కి జత చేసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేత మురళీమోహన్ వారి హెల్త్ మినిస్టర్ కలవడం జరిగింది. ఆయుష్ డిపార్ట్మెంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎస్ఐ రామ్మోహన్ గారు



**తరంగాలు- గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మతసామరస్యానికి ప్రతిగా బక్రీద్ పండుగను మండల కేంద్రంలో ముస్లింలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర వాక్ బోర్డ్ చైర్మన్ గౌరవ శ్రీ సయ్యద్ హజ్మతుల్లా హుస్సేన్ గారు అట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అజ్మతుల్లా హుస్సేన్ గారి స్వగ్రామం గంభీరావుపేట మండల కేంద్రం కావడంతో తనకు శుభాకాంక్షలు చెప్పడానికి వివిధ ప్రాంతాల నుండి పార్టీలకతీతంగా అనేకమంది నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నమాజ్ అనంతరం స్థానిక ఎస్ఐ రామ్మోహన్ గారు రాష్ట్రవక్ బోర్డ్ చైర్మన్ గారిని ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తరువాత అజ్మతుల హుస్సేన్ గారు మాట్లాడుతూ గంభీరావుపేట మండల ప్రజలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు యావత్ రాష్ట్ర ప్రజానీకానికి హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే భేదం లేకుండా అందరూ ఐక్యతతో కులమత బేధాలను బీద ధనిక అనే డి తారతమ్యాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ప్రజలతో ఈటెల రాజేందర్ ముఖాముఖి



**మల్కాజిగిరి-తరంగాలు**

మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ పై ప్రజలతో ప్రజా సమస్యలపై ఎంపీ ఈటెల్ రాజేందర్ తో ముఖా ముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు అక్కడున్న సమస్యలు ఈటెల రాజేందర్కి వివరించారు. అనంతరం వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఈటెలకు పలు కాలనీవాసులు సత్కారం చేశారు. అదేవిధంగా మల్కాజిగిరిలో ఉన్న ముఖ్య సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయనకు వినతి పత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ తాను మాటల మనిషిని కాదని చేతల మనిషిగా పేరు పొందానని తెలిపారు.

# జీతాల సమస్య పరిష్కారం



**తరంగాలు-కుత్బుల్లాపూర్**

సుభాష్ నగర్ లోని గల బాలాజీ స్పోర్ట్స్ వేర్ మినీ ఇండస్ట్రీలో గత మూడు సంవత్సరాలుగా మహిళా కార్మికులు 21 మందితో పని చేయించుకుంటున్న యాజమాన్యం ఈ మధ్యకాలంలో జీతాలు ఇవ్వకుండా కార్మికుల్ని ఇబ్బంది పెడుతున్న సమయంలో ఆ 21 మంది కలిసి కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన గౌడ్ ని కలిసి వాళ్ల సమస్యలని తెలియపరిచారు వెంటనే మదన గౌడ్ కంపెనీకి వెళ్లి యాజమాన్యంతో చర్చించి ఆ 21 మంది కార్మికులకు జీతాలు చెక్ రూపంలో ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కార్మికులను డ్యూటీకి తీసుకెళ్లినటువంటి ఆటో డ్రైవర్లకి కూడా యాజమాన్యంతో మాట్లాడి వాళ్లకు కూడా జీతం చెక్ రూపంలో ఇప్పించారు.కార్మికులకు న్యాయం చేయడం జరిగింది కార్మికులంతా కలిసి శ్రీ ముద్దాపురం మదన గౌడ్కి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు రాంబాబు ఇతర కంపెనీ నాయకులు పాల్గొన్నారు.

# విడాకులు తీసుకోవడంలో తప్పులేదు..

## హీరోయిన్ సదా అలా అనేసిందేంటీ..!



జయం సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అందాల భామ సదా. తేజ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అప్పట్లో ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ సినిమాలో నితిన్ హీరోగా నటించాడు. అలాగే గోపీచంద్ విలన్ గా నటించి మెప్పించాడు. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది సదా. జయం సినిమా తర్వాత సదా వరుసగా ఆఫర్స్ అందుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పించింది. తక్కువ సమయంలోనే సదా స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు చాలా సినిమాల్లో నటించింది ఈ చిన్నది తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ అమ్మడు. తెలుగుతోపాటు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన అపరిచితుడు సినిమాలో నటించి భారీ హిట్ అందుకుంది. అపరిచితుడు సినిమాలో తన నటనతో అక్కడి ప్రేక్షకులకు దగ్గరయింది. ప్రస్తుతం సదా సినిమాలు తగ్గించింది. పలు టీవీ షోల్లో పాల్గొంటుంది ఈ చిన్నది. ఇదిలా ఉంటే ఈ అమ్మడి వయసు పెరుగుతున్నా తరగని అందంతో కవ్విస్తుంది. అయితే సదా ఇంతవరకు పెళ్లి చేసుకోలేదు. తాజాగా సదా పెళ్లి గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది విడాకులు తీసుకోవడంలో తప్పులేదు అంటుంది సదా. "ఇప్పుడు నేను స్వేచ్ఛగా ఉన్నాను, నాకు నచ్చిన పని చేసుకుంటున్నాను. ఈ ఫ్రీడమ్ ను నేను పోగొట్టుకోవాలనుకోవడంలేదు. ఇప్పటివరకు తనకు నచ్చిన వ్యక్తి దొరకలేదు అని.. అందుకే పెళ్లి చేసుకోవాలనే ఫీలింగ్ కలగలేదు అని చెప్పుకొచ్చింది సదా. అలాగే అరేంజ్డ్ మ్యారేజ్ కాన్సెప్ట్ కి వ్యతిరేకమని తెలిపింది. అస్సలు పరిచయం లేని వ్యక్తిని ఎలా పెళ్లి చేసుకుంటారు.? ఎలా కలిసి ఉంటారో నాకు అర్థం కావడం లేదు అని తెలిపింది. పెళ్లి చేసుకుంటే లవ్ మ్యారేజ్ చేసుకుంటానని తెలిపింది. తన పేరెంట్స్ ది కూడా లవ్ మ్యారేజ్ అని తెలిపింది. అలాగే పెళ్లి చేసుకున్న తర్వాత లైఫ్ సాగడం కష్టంగా ఉందని భావిస్తే.. పార్టనర్‌తో జర్నీ చాలా కష్టంగా అనిపిస్తే.. భరించలేకపోతే విడాకులు తీసుకోవడంలోనూ తప్పులేదు అంటుంది సదా. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# మల్టీస్టారర్ మూవీలో నాగశౌర్య

త్వరలోనే ఒక పెద్ద మల్టీ స్టారర్ సినిమా ప్రారంభం కానుంది అని తెలుస్తోంది. ఇందులో మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్, తెలుగు నటుడు నాగశౌర్యలతో పాటుగా రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్రలో ఒక మల్టి స్టారర్ సినిమా మొదలవబోతోంది అని, ఈ సినిమాని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకి దర్శకుడిగా ఒక యువకుడు రవి అనే అనే ఒక యువకుడు పరిచయం అవుతున్నట్టుగా సమాచారం. రవి ఇంతకు ముందు దర్శకుడు పరశురామ్ దగ్గర ఒక సినిమాకి పని చేసినట్టుగా తెలుస్తోంది. అతని ఒక కొత్త కథని రాసుకొని అది దుల్కర్ సల్మాన్ కి వినిపించినట్టుగా తెలుస్తోంది. దుల్కర్ కి ఆ కథ నచ్చి వెంటనే ఆ సినిమా చేద్దామని చెప్పారని, ఆ తరువాత నాగ శౌర్య కూడా అందులో ఒక ప్రధాన పాత్రలో కనపడతారని, వీరికి తోడుగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనిపించబోతోంది తెలిసింది. కథ వినగానే పైన చెప్పిన నటీనటులు ఎంతో ఆసక్తికాగా ఈ సినిమా చెయ్యాలన్న కుతూహలం కనబరిచారని తెలుస్తోంది. వీరితో పాటుగా ఇందులో ఇంకొక కథానాయిక కూడా ఉంటుందని, అలాగే ప్రముఖ క్యారెక్టర్ నటులు రమ్య కృష్ణ, సత్య రాజ్, రావు రమేష్ లతో పాటు ఇంకా ప్రముఖ క్యారెక్టర్ నటులు ఇందులో ఉంటారని తెలుస్తోంది. ఈ సినిమా ఒక హై బ్జడెట్ సినిమాగా రూపు దిద్దుకుంటోందని, ఈ సినిమా కథకి చాలామంది నటులు అవసరం ఉందని కూడా తెలిసింది. దర్శకుడు రవి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నదని, కొత్తవాడైన అతనికి కథపై చాలా క్లారిటీ ఉందని, అలాగే సినిమా ఎలా చెయ్యాలో కూడా ఇంకా క్లారిటీ ఉందని, ఈ సినిమాకి స్క్రీన్ ప్లే ప్రధానంగా ఒక ఆకర్షణ అని, అందుకే ఇదొక మల్టి స్టారర్ సినిమాగా తెరకెక్కించనున్నాడని అర్థం అవుతోంది.

# కత్తిలా దూసుకు వస్తున్న ప్రీతి ముకుందన్

కొత్త సినిమా హీరోయిన్ల జాబితాలో ఇప్పుడు ముకుంద కూడా చేరింది. ప్రస్తుతం మలయాళ సినీ ఇండస్ట్రీలో అనశ్వర రాజన్, మమితా బైజు.. కన్నడ నాట రుక్మిణీ వసంత్ , సప్తమి గౌడ వంటి నవ కథానాయికలు వరుస చిత్రాలతో దుమ్ము రేపుతున్నారు. అదే కోవలో బాలీవుడ్‌లో రష్మిక , కృతి సనన్ , తమిళంలో ఇవానా, ప్రియాంక మోహన్ కుర్రకారు కలల రాణులుగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు నాట అయేషా ఖాన్ , ప్రీతి ముకుందన్ ఆ జాబితాలో చేరారు. ఇప్పటికే అయేషా ఖాన్ పాత్రతో సంబంధం లేకుండా ఐటం సాంగ్స్, చిన్న క్యారెక్టర్స్‌తో తెలుగులో అర డజన్ చిత్రాల వరకు చేస్తుండగా.. రీసెంట్‌గా వచ్చిన ఓం భీం భుష్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ప్రీతి ముకుందన్ క్రమంగా వరుస ఛాన్సులను దక్కించుకుంటూ అగ్ర స్థానానికి చేరేలా కనిపిస్తోంది. తాజాగా అమె నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప నుంచి అమె స్టిల్స్ బయటకి వచ్చాక ఇప్పుడు అందరి దృష్టి ఈ అమ్మడిపై పడింది. గత నెలలో ఈ అమ్మడు తమిళంలో కెవిన్‌తో నటించిన స్టార్ అనే సినిమాతోనూ ఆకట్టుకుని అందరి అటెన్షన్‌ను తన వైపు తిప్పుకుంది. తమిళనాడుకు చెందిన ప్రీతి ముకుందన్ మంచి క్లాసికల్ డ్యాన్సర్. ఇప్పటికే చెన్నై షాపింగ్ మాల్ వంటి చాలా షోరూంస్ ప్రమోషన్స్ కార్యక్రమాలతో తమిళ, తెలుగు నాట బాగా పాపులర్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవలే శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీం బుష్ చిత్రంతో హీరోయిన్‌గా ఆరంగేట్రం చేసింది. ఆ వెంటనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో అవకాశం దక్కించుకుంది. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా అందులో ప్రీతి విజువల్స్ అందరినీ మెస్మరైజ్ చేశాయి.



# చేసింది ఒక్క స్పెషల్ సాంగ్..

## దానికి ఇంత రచ్చా.!



సమంత.. పరిచయం అక్కర్లేని ఓ సంచలనం. ఏమాయ చేసావే సినిమాతో తెలుగులో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా ఎదిగిన సమంత అనతికాలంలోనే స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుని స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. తెలుగులోనే కాదు, తమిళంలోనూ విజయ్, సూర్య, విశాల్ వంటి హీరోలతో నటించి అక్కడ కూడా సక్సెస్ సాధించారు. అలా తెలుగు, తమిళ భాషల్లో క్రేజీ కథానాయకిగా రాణిస్తున్న సమయంలోనే టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అసలు విషయానికి వస్తే.. సమంత ఐటమ్ సాంగ్ చేసిన పుష్ప మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. అల్లుఅర్జున్ , రషిమక మందన్నా జంటగా నటించిన ఈ సినిమా 2022లో విడుదలైంది. ష్ప విజయంలో 50 శాతం సమంత నటించిన ఊ అంటావా మామ పాట కారణంగానే అని చెప్పవచ్చు. ఆ పాటలో సమంత శృంగార భరిత నటన యువతను గిలిగింతలు పెట్టించింది. ఆ పాటకు డాన్స్ చేయడానికి సమంతకు రూ. 5 కోట్లు పారితోషికం ఇచ్చినట్లు ప్రచారం జోరుగా సాగింది. అయితే ఈ పాటలో నటించవద్దని తన కుటుంబసభ్యులు,స్నేహితులు చెప్పారని సమంత ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆ సమయంలో తాను విడాకులు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నానని, అలాంటి సమయంలో పుష్ప చిత్రంలో ఐటమ్ సాంగ్‌లో నటించవద్దని కుటుంబసభ్యులు, సన్నిహితులు చెప్పారన్నారు. అయితే తాను వారి వ్యతిరేకతను మీరి ఆ పాటలో నటించానని పేర్కొన్నారు ఆ పాట పెద్ద టర్నింగ్ గా మారిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. నిజం చెప్పాలంటే ఆ అవకాశాన్ని కాదనడానికి తన వద్ద సరైన కారణం లేదన్నారు. అలాంటప్పుడు ఎందుకు దాన్ని నిరాకరించాలి, తానే తప్పు చేయలేదు అని అన్నారు.

# రాజ్‌తరుణ్...భలే ఉన్నాడే

రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా జె శివసాయి వర్ధన్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'భలే ఉన్నాడే'. డైరెక్టర్ మారుతి సమర్పణలో ఎన్వీ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తో పాటు ఒక సాంగ్‌తో ఇంప్రెస్ చేసిన టీమ్.. తాజాగా ఈ మూవీ నుంచి 'సెట్ అవుతుందా' అంటూ సాగే సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఈ మెలోడీకి కృష్ణ కాంత్ క్యాచీ లిరిక్స్ రాశాడు. కపిల్ కపిలన్ పాడిన విధానం ఆకట్టుకుంది. 'ఏమవునో ఏమవునో.. ఈ జంట ఏమవునో.. ఎందాక సాగేనో ఈ పయనం తెలుసా.. అణకువతో ఉంటారే ఒకరు.. కల కంటూ ఉంటారు ఇంకొకరు.. ఈ జంట కలిసేదేలా.. సెట్ అవుతుందా పెయిర్.. రైటో రాంగో వీరు.. మిస్టరీ వీడేదెప్పుడో తెలుసా..ఇద్దరి లోకాలే వేరు.. ఎవరు తగ్గేలా లేరు.. గమ్యం చేరే దారే తెలుసా' అంటూ సాగిన పాటలో రాజ్ తరుణ్, మనీషా జంట ఎలా కలుసుకుంటారనే దానిపై ఆసక్తిని పెంచేలా ఉంది. సింగీతం శ్రీనివాస్, అభిరామి, లీలా శాంసన్, వీటీవీ గణెళిష్, హైపర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్, సుదర్శన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**